జగనన్నే మళ్లీ రావాలి


గూడలిలో బోర్డు ఆవిష్కరణ


కొండాగుంటలో జెండా ఆవిష్కరణ


చిల్లకూరులో సంక్షేమ బోర్డు


చిట్టమూరులో కిట్ల పంపిణీ


దక్కిలి: జెండా ఆవిష్కరణ


జయంపులో జెండా ఆవిష్కరణ

కోట: కోట మండలం గూడలిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎంపీడీఓ భవాని చేతుల మీదుగా సచివాలయంలో ప్రభుత్వ పథకాలు,లబ్ధిదారుల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సంపత్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ ఆదెమ్మ, ఉపసర్పంచ్ విజయసారథి రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్ పాల్గొన్నారు.

గూడూరు రూరల్‌లో..

గూడూరురూరల్ : కొండాగుంట గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కె.రమణమ్మ, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్ రెడ్డి, నేతలు మస్తాన్‌రెడ్డి, వెంకటకృష్ణ, వేణురెడ్డి, అనీల్‌రెడ్డి, మహేంద్రయాదవ్, అశోక్, ఈఓపీఆర్డీ జితేంద్రకుమార్ పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: చింతవరం గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ ఎం.శీనయ్య, ఎంపీటీసీ పి.మాధవి, సర్పంచ్ సుగణమ్మ, ఈఓపీఆర్డీ మాణిక్యం పాల్గొన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు: బురగల్లికొత్తపాళెంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య, వైస్ ఎంపీపీ టీవీ రమణయ్య, ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణయ్య, సర్పంచ్ మణి, దయాకర్‌రెడ్డి, ఎంపీడీఓ షాలెట్, ఈఓపీఆర్డీ మనోహర్‌గౌడ్ పాల్గొన్నారు.

దక్కిలిలో..

దక్కిలి: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా దక్కిలిలో నేతలు సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లను వలంటీర్లకు అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. దేవునివెల్లంపల్లి రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోను రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు వేమక్క, సుజాత ఎంపీటీసీ సభ్యురాలు ఎం వెంకటరమణమ్మ, నేతలు ఎం మునిరత్నారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

బాలాయపల్లిలో..

దక్కిలి (బాలాయపల్లి): జయంపు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సంక్షేమ వివరాల బోర్డును అధికారులు ఆవిష్కరించారు. నేతలు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేశారు. అనంతరం జయంపులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బాబిచౌదిరి, నేతలు వెంకటరమణారెడ్డి, రాంబాబునాయుడు, రమేష్ చౌదిరి, రామ తులసి, శ్రీహరినాయుడు, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.


నాయుడుపేటలో బుక్‌లెట్లు ఆవిష్కరిస్తున్న నేతలు

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట రూరల్: కేసీఎన్‌గుంట సచివాలయం పరిధిలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం సంక్షేమ బోర్డును ప్రారంభించారు. నేతలు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు జెట్టి వేణు, యుగంధర్, మోహన్, దినేష్ పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: సైదాదుపల్లి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా సచివాలయం ఎదుట సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లకు కిట్లు పంపిణీ చేసి, అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, సర్పంచ్ జయమ్మ, సచివాలయ కన్వీనర్లు పిచ్చిరెడ్డి, రమణయ్య, ఆరీఫా, నేతలు సింహాశంకరరెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, సంజీవరెడ్డి, వరబాబు పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: తురిమెర్లలో సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జెండాను ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం. రవికుమార్, సర్పంచ్ జయమ్మ, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, కార్యవర్గ సభ్యులు వి. ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులురాజు, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, వైస్ ఎంపీపీ భాస్కర్, నేతలు రామ్‌గోపాల్‌రెడ్డి, మనోహర్, బుజ్జిరెడ్డి, సురేంద్రరెడ్డి, అనీల్, వెంకటేశ్వర్లు, అబ్బిరాజు పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: చెంబేడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నేతలు సంక్షేమ ఫలాల బోర్డును ఆవిష్కరించి సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ అధ్యక్షుడు పి. శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ సురేష్‌బాబు, సర్పంచ్ ధర్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ కె. రఘునాయుడు, నేతలు మస్తాన్‌రెడ్డి, మునిరాజ, కుమారస్వామి, జితేంద్ర, బాలు, గోపాలయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: జమీన్‌కొత్తపాళెం గ్రామ సచివాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎన్. ఉదయ్‌శేఖర్ రెడ్డి, కె. దామోదర్‌రెడ్డి, ఆర్. రామకృష్ణ, వి.నాగభూషణమ్మ, ఏ. సుధాకర్‌నాయుడు, ఎం.కిరణ్‌కుమార్‌రెడ్డి, పి. కోటేశ్వరరెడ్డి, వి వెంకటరమణయ్య, ఎస్ అనిల్‌కుమార్‌రెడ్డి, వి. జనార్దన్‌రెడ్డి, పరుశురామయ్య పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: మండలంలోని చిలమానుచేను సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణారెడ్డి, మండల కన్వీనర్ హరనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, సర్పంచ్ లు సాయిరాం, హంసవేణి, సుధ, నేతలు మధుసూదన్‌రెడ్డి, రాంప్రసాద్‌రాజు, రామూర్తిరాజు పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట: కూచివాడ సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ ధనలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టి. సుబ్రహ్మణ్యంరెడ్డి, రూరల్ జేసీఎస్ కన్వీనర్ ఓ కిషోర్ యాదవ్, సచివాలయ కన్వీనర్లు దయాకర్ రెడ్డి, వెంకట రమణయ్య నేతలు వి.సుధాకర్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

నాయుడుపేటటౌన్: స్థానిక రాజగోపాలపురం సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నేతలు సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను, బుక్‌లెట్లను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, అర్బన్ జేసీఎస్ చైర్మన్ సీహెచ్ కుమార్, నేతలు కె.అశోక్‌కుమార్, బంగారుబాబు, రవి, మోహన్, సచివాలయ కన్వీనర్లు పి.బాబురెడ్డి, వెంకట రమణారెడ్డి, ఆర్‌ఐ షాజహాన్ పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: జంగాలపల్లి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్ ప్రమీల, నేతలు మనోహర్, రాజా పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఎన్టీఆర్‌కాలనీ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, విప్ పూజారి లక్ష్మి, కౌన్సిలర్లు చంద్రశేఖర్, శంకరయ్య, శ్రీనివాసులు, కళ్యాణి, నేతలు మల్లిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: కలువాయి సచివాలయం-3లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పి.పెంచల నరసారెడ్డి, ఎంపీటీసీ విజయమ్మ, కోఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, సర్పంచ్ పెంచలమ్మ, జేసీఎస్ కన్వీనర్ యజ్ఞపవన్ పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం: మీజూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ప్రసాద్‌నాయుడు, ఎంపీడీఓ రఘురామయ్య, పంచాయతీ కార్యదర్శి మధు, నేతలు బాలరాజు, శేఖర్ పాల్గొన్నారు.


సైదాపురంలో జెండా ఆవిష్కరణ


మీజూరులో జెండా ఆవిష్కరణ


కలువాయిలో కిట్ల పంపిణీ


వెంకటగిరి: ఎన్టీఆర్ కాలనీలో సంక్షేమ బోర్డు


జంగాలపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న నేతలు


కూచివాడలో జెండా ఆవిష్కరణ


కేసీఎన్ గుంటలో బుక్‌లెట్ల ఆవిష్కరణ


సైదాపల్లిలో కిట్ల పంపిణీ


సైదాపురంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ


చెంబేడులో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం


వాకాడులో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ


చిలమానుచేనులో సంక్షేమ పథకాల బోర్డు


క్లుప్తంగా

విద్యపై మక్కువ పెంచుకోవాలి


మాట్లాడుతున్న న్యాయమూర్తి సంయుక్త

నాయుడుపేట: విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా విద్యపై మక్కువ పెంచుకుని ఉన్నతంగా రాణించాలని నాయుడుపేట జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి పి. సంయుక్త సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో మంగళవారం సాయంత్రం మండల లీగల్ సర్వీస్ కమిటీ సారథ్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. సీనియర్ న్యాయవాదులు వి.పార్థసారథిరెడ్డి, పి.చెంగయ్య, గంగాప్రసాద్, పరుశురామ్, అమనూల్లా, సురేష్, ప్రిన్సిపల్ రవీంద్ర పాల్గొన్నారు.

జగనన్నే సీఎం కావాలి


జెండా ఆవిష్కరిస్తున్న మధుసూదన్‌రెడ్డి

విజయపురం (నగరి) : జగనన్న ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించామని, అందుకే మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని నగరి నియోజకవర్గ పరిశీలకులు చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పుత్తూరు మండలం కృష్ణ సముద్రం, విజయపురం మండలం సూరికాపురంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు.

మీటర్లు మంజూరు చేయండి

నాయుడుపేటటౌన్: పాగొట్టం కాలనీ వాసులకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని విద్యుత్ శాఖ ఈఈ ప్రసన్నకుమార్‌రెడ్డికి మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ కాలనీ వాసులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. స్పందించిన ఈఈ, జిల్లా అధికారులకు నివేదించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

రైలు పట్టాలపై మృతదేహం

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట- పోలిరెడ్డిపాళెం రైల్వేస్టేషన్ల మధ్య ఇసుకమిట్ట ప్రాంతంలోని రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు బుధవారం గుర్తించామని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఒంగోలు రైల్వేస్టేషన్‌లో సూళ్లూరుపేట టికెట్ కొనుక్కున్న ఆధారం తప్ప ఇతర వివరాలు తెలియలేదని వెల్లడించారు.

జవహర్‌లాల్ నెహ్రూకు ఘన నివాళి


గూడూరు: సబ్ కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న ఆర్డీఓ


చిల్లకూరులో..


చిట్టమూరులో..

- వాడవాడలా బాలల దినోత్సవం

గూడూరురూరల్: మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా ప్రతి ఏడాది నవంబర్ 14న నిర్వహిస్తూ నెహ్రూను గౌరవించుకుంటున్నామని గూడూరు ఆర్డీఓ ఎం.కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక సబ్‌కలెక్టర్‌లో మంగళవారం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఓ మునిలక్ష్మి పాల్గొన్నారు.

చిట్టమూరులో...

చిట్టమూరు: మెట్టు జెడ్పీ హైస్కూల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆటలు, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం పార్థసారథి, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, శ్రీనివాసులు, సంతోష్ పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: నెలబల్లిరెట్టపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గూడూరు లయన్స్ క్లబ్ సౌజన్యంతో పది విద్యార్థులకు ప్యాడ్‌లు, స్టడీ చైర్‌లు అందజేశారు. క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్, క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర, హెచ్‌ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: నిడిగుర్తి గొల్లపాళెం ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలో అలరించారు. హెచ్‌ఎం హీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెళ్లకూరులో...

పెళ్లకూరు: చెంబేడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీఓ సురేష్‌బాబు పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: కలువాయి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. హెచ్‌ఎం ఎస్‌డీ అబ్బాస్ ఆలీ పాల్గొన్నారు. తెలుగురాయపురం ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. లైబ్రరీ అసిస్టెంట్ సుధాకర్, కృష్ణజ్యోతి, హెచ్‌ఎం జీవీ మురళీకృష్ణ పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. హెచ్‌ఎంలు దయాకర్‌రావు, బాలప్రసాద్ పాల్గొన్నారు. అదేవిధంగా రాపూరు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించినట్లు అధికారిణి ధనమ్మ తెలిపారు.


వాకాడు: వేషధారణలో విద్యార్థులు


చెంబేడు జెడ్పీ హైస్కూల్లో..

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

వెంకటగిరిరూరల్: పట్టణంలోని తూర్పువీధిలోని మహాత్మాగాంధీ శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ఎంఈఓ వెంకటేశ్వర్లు ప్రారంభంచారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలలర్పించారు. మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి, గ్రంథాలయ అధికారి అంజయ్య పాల్గొన్నారు.

షార్‌లో..

సూళ్లూరుపేట: సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని గ్రంథాలయం భవనంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20 దాకా ఈవారోత్సవాలను నిర్వహించనున్నారు. పద్మశ్రీ ఎస్‌ఆర్ చిత్రపటానికి షార్ డైరెక్టర్ ఏ.రాజరాజన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.


వెంకటగిరిలో నెహ్రూ చిత్రపటానికి నివాళి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

దక్కిలి: సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ గోను రాజశేఖర్ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. సచివాలయాల ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సచివాలయాల్లో వీఏఓలు అందుబాటులో ఉండడం లేదని డి.ఉప్పరపల్లి, మాధవయ్యపాళెం సొసైటీ అధ్యక్షుడు, మాధవయ్యపాళెం సర్పంచ్ మాధవరెడ్డి ఫిర్యాదు చేశారు. ఏఓ విజయభారతి మాట్లాడుతూ రబీలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కె. రాజేశ్వరి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రసన్నకుమారి, తహసీల్దార్ రమేష్‌బాబు, హౌసింగ్ డీఈ జహీరుద్దీన్, పీఆర్‌ఏఈఈ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూస్ ఏఈఈ నాగరాజు, వైద్యాధికారిణి బిందు ప్రియాంక, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ దిశా యాప్


మహిళా కార్మికులతో డీఎస్పీ

చిల్లకూరు: మహిళలకు రక్షణ కవచం దిశా యాప్ అని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. రైటార్ సత్రంలో ఉన్న అపెక్స్ బూట్ల పరిశ్రమలో పనిచేసే మహిళలకు మంగళవారం దిశా యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పనిచేస్తున్న ప్రతి మహిళకు యాప్‌ను డౌన్‌లోడ్ చేశారు. సీఐ దశరథరామారావు, ఎస్‌ఐ అంజిరెడ్డి పాల్గొన్నారు.

స్కంధ షష్టి మహోత్సవాలు


నగరోత్సవంలో స్వామి, అమ్మవార్లు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని షణ్ముగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్కంధ షష్టి ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఆలయం వద్ద గణపతి హోమ పూజలు నిర్వహించి ధ్వజారోహణం చేసి ఉత్సవాలను ప్రారంభించారు. రాత్రి పట్టణ పురవీధుల్లో వల్లి దేవసేన సమేత షణ్ముగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు నగరోత్సవం వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.